ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, మార్చి 24, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము III, నంబరు. 5

వికృతి నామ సం. ఫాల్గుణ బ. 5

**THURSDAY, THE 24TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME III, NO.5**

**3 CHAITRA, 1933 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## గురు వారం, మార్చి 24, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ప్రకటన

3. జె.ఎల్.సి. నియామకంపై అనుమతి గురించి

4. సభా సమక్షంలో ఉంచే పత్రాలు ః

5. 2010–2011 సం .పు అనుబంధ అంచనాల వ్యయం.

6. ప్రభుత్వ తీర్మానాలు

7. ప్రకటన

8. పిటీషన్స్

9. అనధికారతీర్మానాలు

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

**2011,** మార్చి **24** వ తేది, గురు వారం

పధ్నాల్గవ సమావేశపు పదిహేడవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

MR. CHAIRMAN: I have received the following Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao garu and others regarding constitution of a Joint Legislature Committee against the misuse of Government land allotments and failure of MOUs and measures to eradicate the impact of illegal money earned out of such illegal allotment of lands damaging the democratic values in the elections – is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Puvvada Nageshwara Rao garu and others regarding need to discuss about the taking over of Government lands allotted for setting up of industries, lands acquired for S.E.Zs and lands allotted to industries like Brahmani Steels – is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu garu and others regarding to regularize the services of Security Guards working in agricultural market yards and to implement minimum time scale to them as per the instructions issued in G.O.Ms.No. 3 – is also disallowed.

I request all of you to come in some other form so that I will examine and take necessary action as per the rules of procedure.

## ANNOUNCEMENT

I am to announce to the House that the Hon'ble Members are informed that the "Children's issues and the Legislature", a report on the Q & A 9Questions & Answers) sessions of Andhra Pradesh Legislative Council and Assembly – 2009-10, prepared by the UNICEF under the aegis of the Knowledge Partnership between Andhra Pradesh State Legislature and United Nations in India will be released in Committee Hall No. 1 of the Assembly Buildings at 11.00 a.m. today i.e. the 24th March, 2011. The Hon'ble Deputy Speaker, Andhra Pradesh Legislative Assembly will release the report. All the Members are requested to participate in the programme.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం ): సర్, మేము ఒక ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రభుత్వభూముల కేటాయింపులలో జరిగిన అక్రమాలు, అవినీతి, అదే విధంగా వాటిని ఉపయోగంలోకి తీసుకుని రాకుండా వుండడం, నిరుపయోగంలో వుంచడం అనే వాటి మీద చర్యలు తీసుకోవడం గురించి ఒక జె.ఎల్.సి.ని నియమించాలని మేము ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇవ్వడం జరిగింది. అసలు దానికి సంబంధించిన వివరాలు మనం తెలుసుకోవాలి. ల్యాండ్ అలాట్‌మెంట్స్ ఏ విధంగా జరిగాయి, ఎంతమేరకు వినియోగంలోకి వచ్చాయి, ఎంతమేరకు దుర్వినియోగ మయ్యాయి అనే విషయాలను సమగ్రంగా విచారించడానికి ఒక కమిటీని నియమించమని మేము ముందు నుంచే డిమాండ్ చేయడం జరుగుతోంది.

ఇల్లీగల్ మనీ ప్రభావం ఎంతమేరకు వుందో తమరు చూస్తూనే వున్నారు. ఈ మధ్య జరిగిన కౌన్సిల్ ఎలక్షన్లలో ఎంఎల్ఏ స్థాయి నుంచి క్రింది స్థాయిలో వుండే ప్రజాప్రతినిధుల వరకు ఆ డబ్బు ప్రభావం ఎట్లా పడిందో తమరికి తెలుసు. ఎంపిటిసి స్థాయి నుంచి జడ్‌పిటిసి స్థాయి ప్రజాప్రతినిధి వరకూ రూ.10 లక్షల చొప్పున ఇచ్చిన పరిస్థితి వుంది. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఎక్కడకు పోతోందో తెలియడం లేదు. పార్టీల కంటే డబ్బు యొక్క ప్రభావం ఎక్కువగా వుంటోందని ముఖ్యమంత్రి గారు కూడా కామెంట్ చేసారు.

అధికార పార్టీకి సంబంధించిన పది మంది శాసన సభ్యులు ఒక్కసారిగా డిఫెక్ట్ అయిపోయి, డెప్యూటీ చైర్మన్ మహ్మద్ జానీ గారికి ఎగైనెస్ట్‌గా ఓటు చేసిన పరిస్థితులు వున్నాయి. అది చూసి రాష్ట్రమంతటా ఆశ్చర్యపోయారు. మరి అటువంటి సంఘటనలు అన్నీ చూస్తూ కూడా ప్రేక్షక పాత్ర వహిస్తూ వుండడం ఎంతవరకూ కరెక్ట్ అనేది మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ సిస్టమ్‌ను మనం బాగు చేయవలసిన అవసరం వుంది. దీని మీద శాసన మండలిలో తీర్మానం పెట్టి రాజ్యసభలో ఏ విధమైన ఓపెన్ ఓటింగ్ సిస్టమ్ వుందో ఆ విధానాన్ని ఇక్కడ కూడా ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. అ డిఫెక్షన్ క్లాజెస్‌లో కూడా చాలా లోపాలు వున్నాయి. వాటిని సవరించవలసిన అవసరం వుంది. పార్టీ పరంగా రాజ్య సభ ఎన్నికలలో ఓపెన్ ఓటింగ్ సిస్టమ్ పెట్టినట్లుగా పెట్టడం తప్ప దీనికి రెమిడీ లేదు.

ఎంఎల్ఏ లేదు, మరేమీ లేదు, అంతా మొత్తం డబ్బే. దీనికంతటికీ కారణం ఏమిటంటే, న్యూ జమీందారీ సిస్టమ్ ప్రవేశపెట్టడం . మనకొక ల్యాండ్ మాఫియా తయారైంది. వారికి వేలాది ఎకరాల భూమిని అలాట్ చేయడం వల్ల ఇటువంటి పరిస్థితి తలెత్తింది. ప్రభుత్వ డబ్బుతో వారు సోకు చేసుకునే పరిస్థితి వస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను వారి చేతులలోకి తీసుకునే పరిస్థితి వచ్చింది. డబ్బున్న వారిని చూసి రాజకీయ పార్టీలు భయపడే పరిస్థితి వచ్చింది.

ఈ అలాట్‌మెంట్స్ మీద ముఖ్యమంత్రి గారు జె.ఎల్.సి.వేస్తారని భావించాము. జె.ఎల్.సి.ని నియమించే విషయంలో ముఖ్యమంత్రి గారు ఎందుకు వెనుకకు పోతున్నారో మాకు అర్థం కావడం లేదు. వారు వచ్చి 100 రోజులైంది, ఆయన మీద ఇంకా అవినీతి ఆరోపణలు రాలేదు కాబట్టి మేము అయనను ఏమి అనడం లేదు. ఆయన అకౌంట్ ఓపెన్ చేసిన తరువాత ఆయన గురించి మాట్లాడతాము. ఇంకా ఆయన

అకౌంటే ఓపెన్ చేయలేదు. ల్యాండ్ అలాట్‌మెంట్స్‌ను రెవ్యూ చేస్తామని ముఖ్యమంత్రి గారంటున్నారు,. రెవ్యూ మేము చేస్తాము. అన్ని పార్టీలకు సంబంధించిన మెంబర్స్‌తో కలిసిన ఒక కమిటీని మీరు వేయండి, let them go and examine. ఎక్కడెక్కడ ల్యాండ్ అలాట్‌మెంట్స్ సక్రమంగా జరిగాయో తెలుస్తుంది.

అధికార దుర్వినియోగానికి పాల్పడగా వచ్చిన డబ్బును జగతి పబ్లికేషన్స్‌లో పెట్టుబడి పెట్టడం జరిగింది. There is a prima facie evidence. ప్రైమాఫేసి కేసు వున్నపుడు ప్రభుత్వం జె.ఎల్.సి.ని నియమించకపోవడం చాలా దురదృష్టకరం . అందువల్ల ఈ క్వశ్చన్ అవర్‌ను ఎడ్జర్న్ చేసి, తప్పనిసరిగా జె.ఎల్.సి.ని నియమిస్తున్నట్లుగా ప్రకటన చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, ....

మిస్టర్ చైర్మన్ : మీది కూడా సేమ్ మేటర్ కదా.. మీ ఎడ్జర్నమెంట్ మోషన్‌ను కూడా డిస్‌లౌ చేయడం జరిగింది.

ఉ. 10.10

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : సార్, మీకు టైము వేస్ట్ చేయాలనే ఉద్దేశం కాదు. రికార్డులు స్ట్రైటెన్ చేయాలి. ప్రభుత్వ భూమిని విచక్షణతో ఇవ్వాల్సి ఉండగా విచక్షణా రహితంగా అవసరానికి మించి వేలాది ఎకరాలు వారిష్టమొచ్చినట్లు వాడుకోవడానికి ఇచ్చారు. మళ్లీ ఆ భూమినే బ్యాంకుకు తనఖా పెట్టి రూ.350 కోట్లు తీసుకున్నారు. ఒక మంత్రి గారు అది యధార్థం కాదు. అలాంటిది జరిగితే శిక్షిస్తామని చెప్పారు. తరువాత మరొక మంత్రి గారు వచ్చి సార్ తీసుకున్న మాట వాస్తవమే అని చెప్పారు. అసలు మంత్రి గారు దాన్ని ఛాలెంజ్ చేశారు. ఇంత వరకు దాన్ని స్ట్రైటెన్ చేయలేదు. ఇప్పుడు ఆ డబ్బు యొక్క ప్రభావం ఎక్కడెక్కడ ఎట్లా తిరిగి వస్తున్నదో తెలుస్తున్నది. ఆంధ్ర దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి ఉపయోగ పడుతున్నది. ఆంధ్ర దేశంలో విచ్చలవిడిగా ఓట్లు కొనుక్కోవడానికి ఉపయోగపడుతున్నది. అందుకే దయచేసి ఇటువంటి కొత్త తరహా సెజ్‌లు పెట్టి మీకు ఉద్యోగాలిస్తాం, భూములిస్తాం పరిశ్రమలు పెట్టండి అంటున్నారు. పరిశ్రమలు పెట్టడం, ఉద్యోగాలివ్వడమే కాకుండా ఆ భూములను తాకట్టు పెట్టుకుని డబ్బు సంపాదిస్తున్నారు. ఈ డబ్బును దుర్వినియోగం చేయడానికి కావాలనే ఈ ప్రభుత్వం ఎలో చేస్తున్నది. It is a continuous responsibility మాకు సంబంధం లేదు, మాకు సంబంధం లేదు ఆరేళ్ల నుంచి జరిగింది అంటున్నారు. What is it? ఆరేళ్ల నుంచి జరిగితే మంత్రులకు బాధ్యత ఉండదా? Is it not a common responsibility? Is it not the collective responsibility of the Cabinet? ఆయన కాలంలో జరిగింది, వాళ్ల కాలంలో జరిగింది అంటే ఎవరి కాలంలో జరిగిందనే మాట అనవసరం.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అభ్యంతరాలు)

Yes, I stand by it. I stand by what I say.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (గుంటూరు వెస్ట్): నాగేశ్వరరావు గారూ, ఇదే విషయంలో అసెంబ్లీలో కూడా డిమాండ్ వస్తున్నది. ప్రభుత్వం నుంచి మేము చాలా కేటగారికల్‌గా చెప్పాం. మా ప్రభుత్వంలో జరిగింది కాదు గత ఆరేళ్లలో జరిగింది కాబట్టి మాకు సంబంధం లేదనే మాట ఈ ప్రభుత్వం నుంచి ఏ ఒక్కసారీ కూడా రాలేదు. నాగేశ్వరరావు గారు రికార్డులు స్ట్రైటెన్ చేయాలంటున్నారు కాబట్టి నాగేశ్వరరావు గారు అంటున్న దానికి నేను రికార్డులు స్ట్రైటెన్ చేస్తున్నాను. ప్రభుత్వ పరంగా ఎప్పుడూ కూడా ఇది గత ప్రభుత్వ హయాంలో జరిగింది, ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని అనలేదు, అనం కూడా. మేమంటున్నదేమంటే చర్చ చేయమంటున్నాం. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందంటున్నాం. మీరు చర్చకు ఎల్ చేస్తే మాకు టైము ఇస్తే, ఏ రకమైన ఇస్యూ అయినా సరే చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెబుతున్నాం. అంతే తప్ప గత ప్రభుత్వంలో జరిగింది, ఎవరో చేశారు, దానికీ మాకు సంబంధం లేదు అని చెప్పడానికి మేము సిద్ధంగా లేమనే మాట చెబుతున్నాను. మీరు ఈ సభలో చర్చకు అనుమతిస్తే అందులో మాకు ఏ విధమైన అభ్యంతరం లేదనే మాట చెబుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, కన్నా లక్ష్మీనారాయణ గారు కరెక్ట్ సమయంలో ఇంటర్‌ఫియర్ అయ్యి కలెక్టివ్ రెస్పాన్సిబులిటీతో ఉన్నామని చెప్పారు. కానీ some Ministers have even gone on record.

MR.CHAIRMAN: You are entering into the discussion.

SRI PUVVADA NAGESWARA RAO: I am not entering into the discussion. I will abide by the ruling of the Chair ultimately. Let me raise my point. My submission is very clear. Some of the Ministers are stating that it was happened during the regime of the earlier Chief Minister Late Dr. Y.s. Rajasekhara Reddy as such they are nothing to do now under the leadership of the present Chief Minister Sri N. Kiran Kumar Reddy. He is totally different. The entire Cabinet is part and parcel of the establishment. It is absolutely the collective responsibility of the Government as a whole. They cannot escape and they are answerable to the people at large. అందుకని మీరు దాన్నుంచి తప్పించుకోవడానికి కుదరదు. Let it be proved beyond doubt. Let the Chair permit for a discussion and we will participate in it.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం): సార్, తెలుగుదేశం పార్టీ నుంచి వీరభద్రరావు గారు ఇచ్చిన వాయిదా తీర్మానం, similar గా సీతారాములు గారు ఇచ్చిన వాయిదా తీర్మానం, నాగేశ్వరరావు గారు ఇచ్చిన వాయిదా తీర్మానం డిస్‌ల్ చేశారు. ఇంతకు ముందు కూడా ఈ సభలో ఒక పర్టిక్యులర్ ఇస్యూ గురించి ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు కూడా సమాధానం చెప్పినట్లున్నారు. దాని మీద కొంత చర్చ కూడా జరిగింది. వివరంగా ఒక చర్చ జరగకుండా ఒక కమిటీ వేయాలని కోరడమనేది మన సాంప్రదాయాల్లో ఎప్పుడూ లేదు.

డిబేట్‌లోకి వెళ్లడం కంటే ముందు వారి మొదటి డిమాండ్ జాయింట్ లెజిస్లేచర్ కమిటీని ఈ విషయాల్లో శోధించడానికి వేయమంటున్నారు. ఇంతకు ముందు శాసన సభా సమావేశాల్లో గానీ, కౌన్సిల్ సమావేశాల్లో గానీ చూడండి. ఒక పర్టిక్యులర్ అంశం మీద వివిధ పక్షాలు చర్చించినప్పుడు కొన్ని అంశాలు లోతుగా అధ్యయనం చేయాలని భావించినప్పుడు వివిధ పక్షాలు అడిగినటువంటి లెజిస్లేచర్ కమిటీని వేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రభుత్వం ముందుకు రావడం జరుగుతుంది. అసలు చర్చ లేకుండానే జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయండనేది కొత్త సాంప్రదాయం. అది మంచిది కాదని నా అభిప్రాయం. కమిటీ వేయాలా, వద్దా అనే విషయం గురించి నేను మాట్లాడటం లేదు. సాంప్రదాయం ప్రకారం చేద్దామని అంటున్నాను. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయం కూడా చెప్పడం జరిగింది. మీరు ఏ చర్చను ఏ విధంగా ఎలా చేస్తారో, ఏ ఫార్మాట్లో వాళ్లు వచ్చినప్పుడు అంగీకరిస్తారు, ఏ విధంగా ప్రభుత్వానికి సూచిస్తారనేది మీరు చెబితే దానికి మేము సిద్ధంగా ఉన్నాం. దీన్ని స్టాల్ చేయడానికి మేమేమీ ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వమేమీ బెట్టుగా లేదు.

ఇండస్ట్రీలకు భూమిని కేటాయించడంలో అనేక స్థాయిలు ఉంటాయి. అది మీకు తెలియనిది కాదు. ఇప్పుడు కొత్త కూడా కాదు. దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ఇండస్ట్రీలను ఆకర్షించడానికి రకరకాల ఇన్సెంటివ్‌లు ఇచ్చే ప్రక్రియలు జరుగుతున్నాయి. ఆ భాగంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా చేస్తున్నది. ఈ ప్రక్రియలో వివిధ స్థాయిల్లో ఎక్కడన్నా irregularities జరిగి వున్నాయంటే మీరు(ప్రతిపక్షం నుద్దేశించి) అట్లాంటి ఉదాహరణలు తీసుకు వస్తే ఎలా వెళదామంటే అట్లా వెళదాం. దానికేమీ అభ్యంతరం లేదు. చర్చ జరగకుండానే జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయాలని కోరడమనేది కరెక్ట్ కాదు. కొంత మంది చెప్పినట్లుగా భూమి అంతా ఇండస్ట్రీలకు ఇచ్చేస్తున్నామనే మాట కూడా కరెక్ట్ కాదు. ఇప్పటికీ 0.4 శాతం భూమిని మాత్రమే ఇండస్ట్రీలకు ఇవ్వడం జరిగింది. దేశంలో ఇతర రాష్ట్రాలన్నీ ఈ ప్రక్రియలో చాలా ముందుకు పరుగెడుతున్నాయి. పక్కనే ఉన్న గుజరాత్ రాష్ట్రం మన కంటే ఎక్కువగా ఇండస్ట్రీలను ఆకర్షిస్తున్నారనే విషయం తెలిసిందే. కాబట్టి మనం దాన్ని వ్యతిరేకించ వద్దు. ఇచ్చిన వాటిల్లో ఎక్కడైనా irregularities జరిగాయా? ఆ ఇండస్ట్రియలిస్టులు ఎక్కడన్నా మిస్‌యుటిలైజ్ చేశారా అనే విషయంలో ప్రభుత్వం కంటే కూడా బయట పరిశీలిస్తున్న వివిధ పక్షాల అభిప్రాయాలు కూడా తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కంటే కూడా వారి దగ్గర ఎక్కువ సమాచారం ఉండవచ్చు. ఆ సమాచారం ఉంటే ప్రభుత్వం వాటిని గౌరవిస్తుంది. చివరకు ప్రజల ఆస్తులు రక్షించడంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆ చర్యలతో ప్రభుత్వం ముందుకు వస్తుంది. అందువలన చర్చ జరగకుండానే జెఎల్‌సీ కి అంగీకరించాలని చెప్పడం సాంప్రదాయానికి విరుద్ధం. మన సభల్లో ఎప్పుడూ అట్లా జరగలేదు. అట్లాంటి డిమాండ్ పెట్టవద్దని నేను కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, పార్లమెంటులో జెపిసి వేశారు . ఆ విషయం కూడా గమనించాలి .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : మీరు చెప్పినట్లుగా పార్లమెంటు విషయంలో కూడా ఒకసారి చూడండి. పార్లమెంటులో కూడా చాలా చర్చలు జరిగాయి. Court observations జరిగాయి. కాగ్ రిపోర్టు మీద

observation జరిగింది. ఇవన్నీ జరిగిన తరువాత పార్లమెంటులో దీని మీద చర్చించిన తరువాత ఒక అభిప్రాయానికి వచ్చినప్పుడు కమిటీ వేయడం జరిగింది. కాబట్టి ఇక్కడ ఈ సాంప్రదాయం కరెక్ట్ కాదని అంటున్నాను. కమిటీ వేయాలా, వద్దా అనేది ప్రభుత్వం తరువాత ఆలోచన చేస్తుంది. వారు వేరే ఫార్మాట్‌లో వచ్చినప్పుడు మీరు చర్చకు అనుమతిస్తే ప్రభుత్వం జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉంది. దాంట్లో consequential గా ప్రభుత్వం తీసుకోవలసిన డెసిషన్స్ ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ): అధ్యక్షా, శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు బయటకు ఏ విధంగా పొక్కిందో మీ అందరికీ తెలుసు. జస్టిస్ శ్రీకృష్ణ అంటే నాకు చాలా గౌరవం. ఆయన ఒక సంవత్సరం పాటు ఈ రాష్ట్రమంతా తిరిగారు. తరువాత ఒక సీక్రెట్ డాక్యుమెంటు కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఆ సీక్రెట్ డాక్యుమెంటులో ఉన్న విషయాన్ని ఈనాడు బయటకు తీసుకు వచ్చారు. దాంట్లో ప్రధానంగా మీరు చూస్తే ఉర్దూలో ఒక సామెత ఉన్నది. (URDU) అంటే చెప్పిన పరిష్కారం ఒక రకంగా ఉంటుంది ఆయన తెలంగాణా పర్యటన యొక్క రెఫ్లెక్షన్స్ లేదా తన నిర్ణయం ఏ విధంగా ఉంటుందో....... మేమందరం నక్సలైట్స్ అయినట్లైతే మేము ప్రభుత్వం ముందు ఏ జైలుకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామనే మాట మనవి చేస్తున్నాను. అణగారిన ప్రజల యొక్క అభిప్రాయాలు బయటకు చెబితే నక్సలైట్లు కాదని మీకు మనవి చేస్తున్నాను. ఇలాంటి వాక్యాలు రాయడం ఒక జడ్జికి సరియైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. అందుకోసం ఈ విషయం మీద చర్చించాలని నేను కోరుతున్నాను. చర్చించకుండా ఉంటే మాత్రం నేను సభలో నుండి వెళ్లిపోతాను.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణా.......

MR.CHAIRMAN: I am not allowing you. You have not given your name.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : తెలంగాణా అంటే మైకు ఇవ్వకపోతే ఎట్లా సార్?

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా.కె.నాగేశ్వర్, శ్రీ కె.దిలీప్ కుమార్ తమ స్థానాల ముందు నిలబడి శ్రీ పి.సుధాకరరెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

MR.CHAIRMAN: I have already disallowed. I have already told to Sri Chukka Ramaiah also. But since he has requested to bring the said issue to the notice of the House, I have permitted him to speak. You have not given me any notice or motion. ఏమీ ఇవ్వకుండానే ఎట్లా మాట్లాడతారు?

ఉ.10.20.

డా. కె.నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : మేము ఏమంటున్నాము అధ్యక్షా !

MR CHAIRMAN: I have not allowed.

డా. కె.నాగేశ్వర్‌ః   ఇది తీవ్రమైన అంశం.   తెలంగాణాలోని నాలుగు కోట్ల మంది ప్రజలు ఆవేదనతో ఉన్నారు.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి   (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః రాష్ట్రంలో దీనికంటే ముఖ్యమైన అంశం మరొకటి లేదు.

(అంతరాయం)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః మీలో మీరు ఏం డిసైడ్ చేస్తారో చెప్పండి.

MR CHAIRMAN:  I have already disallowed it, this issue had been pending over 50 years.  You come with a different form of subject whatever it may be. I can not run this house on this subject.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి ( ప్రకాశం): మీరు వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు. కానీ రోజూ ఏదో ఒక పేపర్లో ఏదో ఒక కుంభకోణం బయటకు వస్తూనే ఉంది అందుకే మేము జె.ఎల్.సికి పట్టుబడుతున్నాము.  ఒక్క ఎకరా అవసరమైన చోట్ల యాభై ఎకరాలు ఇచ్చారు.   ఇవన్నీ వెరిఫై చేయాలంటే ఏ ఒక్క ఐ.ఏ.యస్ ఆఫీసర్ల వల్లనో కాదు జెఎల్‌సి వేస్తేనే ఖచ్చితంగా  బయటకు వచ్చే అవకాశం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ ః  సీతారాములు గారూ....

శ్రీ చేరుపల్లి సీతారాములు ( నల్గొండ) ః ఈ భూములకు సంబంధించిన విషయంలో గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ ఆధారాల గురించి అడిగారు.  అనేక ఆధారాలున్నాయని గతంలోనే చర్చించడం జరిగింది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా,  నిన్న హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది కాబట్టి చర్చించాల్సిన అవసరం ఉందని మా ఆవేదన.   ఆ జడ్జిమెంట్‌లో మొత్తం తెలంగాణా ప్రాంతమంతా నక్సలిజం అవుతుందని పేర్కొన్నారు.

శ్రీ కె.దిలీప్‌కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః నాలుగు కోట్ల ప్రజలకు సంబంధించిన అంశాలను చర్చించకుండా అడ్జర్న్ చేసే విషయాలను చెప్పండి అధ్యక్షా.   ఆ కమిటీ రిపోర్టు ఇచ్చిన జడ్జి కూడా బాధపడ్డారు.

సభలోని ఎవరూ బాధపడకపోతే ఎలా సార్**!** ఇంతకంటే ముఖ్యమైన అంశం ఏమైనా ఉందా? అలాగే నాలుగు కోట్ల ప్రజలకు సంబంధించిన అంశాలకు మించిన అంశాలు ఇంకేమైనా ఉన్నాయా?

MR CHAIRMAN : I have not allowed. You come with a different form of subject, I will allow it. There are number of questions for discussion that is what I want.

శ్రీ చుక్కా రామయ్యః మేము వాకవుట్ చేస్తున్నామని చెబుతున్నాము.

(సర్వశ్రీ చుక్కారామయ్య, పాటూరి సుధాకర్ రెడ్డి, కె.దిలీప్ కుమార్‌లు వెల్ దగ్గరకు వచ్చి వాకవుట్ చేస్తున్నట్లు గౌరవ అధ్యక్షుల వారికి తెలియచేసి సభ నుండి వాకౌట్ చేశారు).

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఈ భూముల విషయంలో అనేక సందర్భాలలో పత్రికలలో కథనాలే కాదు, వాస్తవాలు కూడా బయటకు వచ్చినట్లు.....

మిస్టర్ ఛైర్మన్ః దేనిమీద మాట్లాడుతున్నారు?

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, మొన్ననే నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను.

మిస్టర్ ఛైర్మన్ : మొన్నటిది అయిపోయింది.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఆ విషయాలు సపోర్టు చేయాలి కదా సార్.

MR CHAIRMAN: I am not allowing you. You cannot raise the same.

మిస్టర్ ఛైర్మన్ః ఒకసారి చేరుపల్లి సీతారాములుగారికి రూల్ బుక్ ఇవ్వండి. పోయిన వారం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినపుడు తిరస్కరించిన అంశాన్నే ప్రతి సారీ అలా చేయమంటే ఎలా? రూల్ చదువుకోండి.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఆ విషయంలో సపోర్టు చేస్తూనే, నా వాయిదా తీర్మానాన్ని గురించి మాట్లాడుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః అది మాట్లాడకుండా వేరే మాట్లాడుతున్నారు. ప్రపంచంలో ఉన్నవన్నీ మాట్లాడితే, హౌజ్ జరగాలా? లేదా? చర్చించడానికి మంచి మంచి ప్రశ్నలున్నాయి. చుక్కా రామయ్యగారి మిడ్ డే మీల్

క్వశ్చన్ ఉంది. పిల్లలకు సంబంధించిన మధ్యాహ్న భోజనం గురించిన అంశం ఆయనకు అవసరంలేదు. వాటిని వదిలేసి వెళ్ళారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, ఎల్.ఓ.పి గారు ఇచ్చినటువంటి వాయిదా తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

MR CHAIRMAN: Nothing will go on record.

శ్రీ చేరుపల్లి సీతారాములుః రాష్ట్రంలో ఉన్న వ్యవసాయమార్కెట్లలో సుమారు 2500 మంది సెక్యూరిటీ గార్డులు పదహారు సంవత్సరాలనుంచి పనిచేస్తున్నా కనీస వేతనం లేదని నేను ఒక వాయిదా తీర్మానం ఇచ్చాను. చాలాకాలం నుంచి వారు రిలే నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేస్తున్నా వారి సమస్యలు తీరడం లేదు. జీ.ఓ నెంబర్ 3 ప్రకారం రూ.6700లు కనీసం వేతనం చెల్లించాలని ప్రభుత్వం గతంలోనే జీ.ఓను విడుదల చేసినా అదీ సక్రమంగా అమలు చేయడంలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్ళినా అమలుచేస్తాం, చూస్తాం, ఆలోచిస్తున్నామంటున్నారే తప్ప ఆచరణలో అమలుజరగడానికి చేయాల్సిన ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను సార్.

(Hyderabad)

(Sri Ibrahim Bin Abdullah Masqati)

جناب ابراہیم بن عبداللہ مسقطی: ایک منٹ صاحب، میں آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں کیوں کہ آج چار سال کے بعد پہلی مرتبہ اردو ترجمہ کے اندر ہم کو سوالات ملے ہیں جس کی وجہ سے اردو کی ترقی کا کچھ سامان نظر آرہا ہے یہاں پر اور خاص طور پر جو آپ نے اس میں دلچسپی لیکر اردو کی ترقی کے لئے جو کام کیا ہے میں آپ کا تہہ دل سے شکریہ ادا کرتا ہوں۔

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, చర్చ అవసరమని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ భూ కేటాయింపుల మీద అనేకసార్లు సభలో చర్చించడం, హౌజ్ కమిటీ వేయమని కోరడం జరిగింది. కావాలంటే రికార్డు వెరిఫై చేస్తే తెలుస్తుంది. కేటాయించిన భూములను వినియోగంలోకి తీసుకురాని వారికి నోటీసులిచ్చి రద్దు చేయించడం, సెజ్‌లమీద వినియోగంలోకి రానటువంటి భూములను రద్దు చేయించడం, అలా జరగని పక్షంలో హౌజ్ కమిటీ అయినా వేయమని మేము డిమాండ్ చేయడం జరిగింది. ఇవన్నీ గతంలో చర్చించిన అంశాలే. ఇవాళ జగతి పబ్లికేషన్స్ విషయంలో ఇన్‌కంటాక్స్ అసెస్‌మెంట్ వారు ఒక ఆర్డర్‌ను ఇష్యూ చేస్తూ అధికార దుర్వినియోగం చేసి ఈ భూములను కేటాయించడం జరిగిందని తెలియజేశారు.

కార్పొరేట్ రంగానికి ఎంతైనా ప్రొటెక్షన్ ఇవ్వవచ్చు కానీ కార్పొరేట్ రంగంలో అక్రమాలు జరిగినట్లు దృష్టికి వచ్చినట్లయితే, ఆ కార్పొరేట్ రంగం తాలూకు ముసుగును తొలంగించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు

వారి ఉత్తర్వులు ఉన్నాయి సార్. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇప్పుడు మన రాష్ట్రంలోని కార్పొరేట్ రంగంలో జరుగుతున్న దోపిడీకి సంబంధించిన ముసుగును తొలగించాల్సిన అవసరం లెజిస్లేచర్‌కు ఉంది.

ప్రభుత్వం ద్వారా ఇచ్చిన ఆ భూములు సక్రమంగా వినియోగించారో, లేదో తెలుసుకోవాల్సిన అవసరం లెజిస్లేచర్‌కు లేదా సార్. మనం చూస్తూ కూర్చోవడమంటే ప్రేక్షకపాత్ర వహించడమేనా? ఇవన్నీ కూడా ఎప్పుడో బయటకు వచ్చిన నిజాలు. బోగస్ మనీ, బ్లాక్ మనీ, అధికార దుర్వినియోగంతోటే ఈ భూములన్నీ అలాట్ చేయడం జరిగిందని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇంతకంటే ముఖ్యమైన అంశాలు ఏం కావాలి సార్.

ఇప్పుడే మన మిత్రులు చెప్పినట్లు రోజుకొక ల్యాండ్ స్కాం వస్తోంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి, ఖచ్చితంగా రెవ్యూ చేయాలనే భావన ఉన్నట్లయితే, రెవ్యూ చేయమనండి. అంతేకానీ ఎన్నాళ్ళని చర్చిస్తాం? మూడు సెషన్స్‌లోనూ చర్చించాము. ఇవాళ కొత్తగా చర్చించాల్సింది ఏమీ లేదు. అలాగే కేంద్రంలో 2జి స్పెక్ట్రమ్ విషయం తీసుకుంటే అందరికీ అది తెలిసిన అంశమే కాబట్టి జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయమని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం మొదట ఒప్పుకోలేదు కానీ చివరికి అంగీకరించి కమిటీ వేయడం జరిగింది. ఇవాళ దానిని బేస్‌గా చేసుకొని, పాత రికార్డులన్నింటినీ పరిశీలించి హౌజ్ కమిటీ వేయాలి.

కాకినాడ భూ కేటాయింపుల అంశం ప్రతిరోజూ ఎన్‌టీవిలో వస్తోంది. అక్కడ ప్రభుత్వం కేటాయించిన భూమితోబాటు, పక్కనున్నటువంటి భూమిని కూడా కలిపేసుకుంటున్నారు. అలాగే మడ అడవులను తవ్వేస్తున్నారు. వాటిని అధికారుల మీదకు వదిలేస్తే వాళ్ళు కూడా ఏమీ చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. అందుకే లెజిస్లేచర్స్ వెళ్ళి చూస్తే తప్ప ఈ అక్రమాలన్నీ పూర్తిస్థాయిలో బయటకు రావు. దీనిపై మళ్ళీ చర్చ చేయాల్సిన అవసరం లేకుండా, జాయింట్ లెజిస్లేచర్ కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: వాళ్ళమో చర్చ అంటున్నారు. మీరేమో చర్చ అవసరం లేదంటున్నారు. I don't know as to how to arrive at a decision. Now, the Question Hour. Mr. B. Mohan Reddy, please put your Question No. 2 Minister for Primary Education, pertaining to Literacy Rate in the State.

(అంతరాయం)

(The Hon'ble Leader of the Opposition of TDP and some Members rose from their respective seats and started raising slogans such as "We want JLC, we want JLC")

(At that juncture, some of the Members from the Treasury Benches also rose from their respective seats to raising sloagans as “we want discussion”)

MR CHAIRMAN: Now the House is adjourned for half an hour

(Then the House adjourned at 10.30 a.m. to meet again after half an hour)

మ.12.20

(THE HOUSE REASSEMBLED AT 12.25 P.M.)
(HON’BLE CHAIRMAN IN THE CHAIR)

MR.CHAIRMAN : All the questions are deemed to have been answered

. మోటారువాహనాల డ్రైవర్లకు వ్యక్తిగత బీమాపథకం నిలుపుదల

L.C.Q.NO.5069 (141) SRI KANDULA LAKSHMI DURGESH PRASAD,

Will the Minister for Transport be pleased to state :

a) Whether it is a fact that individual Insurance Scheme pertaining to Motor Vehicle Drivers has been stopped in the State;

b) If so, the reasons therefor;

c) The details of the amount of policy premium collected under this insurance scheme in the past;

d) Whether there are any proposals to revive the said scheme?

**HON’BLE MINISTER FOR TRANSPORT, ROADS & BUILDINGS (SRI DHARMANA PRASADA RAO)**

a) Yes. Sir.

b) Since “ Apathbandu “ Insurance Scheme was launced by the Government on 02.10.1998, which provides Insurance Coverage to deaths due to accidents of Motor Vehicles, it was felt that there was no need to continue the drivers insurance scheme.

c) No policy premium was collected under this insurance scheme from the drivers. The Government paid the entire premium amount.

d) No, Sir.

# <u>జిల్లావారీ అక్షరాస్యతా శాతం</u>

L.C.Q.NO.5032 (142) SRI B.MOHAN REDDY

Will the Minister for Primary Education, SSA & Libraries be pleased to state :

a) The District-wise details of literacy rate in the State; and the number of Districts lagging behind therein; and

b) The steps taken by the Government for improving the literacy rate in these backward Districts?

**HON'BLE MINISTER FOR PRIMARY EDUCATION; SSA & LIBRARIES (SRI SAILAJANATH)**

a) District wise details of Literacy rate in the State and details relating to No. of Districts lagging behind the literacy rate are placed on the Table of the House.

b) The Adult Education Department is implementing the literacy programme for 15+ age group of non-literates. In Andhra Pradesh, there are 19 Districts having female literacy less than 50%. (Unless the literacy among women is increased, the overall literacy rate does not improve) Keeping this in view, the Government are implementing Saakshar Bharat Programme particularly in 19 Districts except Hyderabad, West Godavari, East Godavari and Krishna where female literacy rate is below 50% since October, 2010 to cover 79.52 lakh non-literates by 2012. In order to improve the literacy rate, each Gram Panchayat has been allotted one Adult Education Center for which two Village Coordinators are appointed. At present 18055 AECs are functioning through volunteer force in all 16 districts. Basic Literacy Programme will be started shortly in Visakhapatnam, Guntur and Adilabad districts as saction order from Government of India were delayed.

The District wise details of funds released by the State and Central towards Saakshar Bharat Programme are placed on the Table.

## మహబూబ్‌నగర్ జిల్లా రాయచూర్ రోడ్‌పై అప్పన్నపలి వద్ద బైపాస్‌రోడ్

L.C.Q.NO.5383 (143) SRI S.JAGADEESWAR REDDY,

Will the Minister for Roads and Buildings be pleased to state:

a) Whether there is any proposal to lay a bypass road from Appannapally in Mahaboobnagar District to Rayachoor road; and

b) If so, the time by which it will be completed ?

**HON'BLE MINISTER FOR TRANSPORT, ROADS AND BUILDINGS (R.III) DEPARTMENT (SRI DHARMANA PRASADA RAO)**

a) No, Sir.

b) Does not arise.

## రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, ఇంబ్రహీంపట్నంలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు

L.C.Q.NO.5388 (144) Dr.K.NAGESHWAR,

Will the Minister for Higher Education be pleased to state:

a) Whether it is a fact that proper facilities are not available in many of the newly established Government Degree Colleges particularly the colleges in Tandur and Ibrahimpatnam in Ranga Reddy District; and

b) If so, the time by which facilities will be provided?

**HON'BLE MINISTER FOR HIGHER EDUCATION (CE-1-2) DEPARTMENT (SRI C.DAMODAR RAJA NARASIMHA)**

a) Yes Sir.

b) Already land to an extent of five acres has been identified for the Degree Colleges at Tandur and Ibrahimpatnam. Action will be taken for sanction of funds under RIDF Scheme in Phase-II in 2011-12.

L.C.Q.NO.5410 (145) SRI M.S.PRABHAKAR RAO,

Will the Minister for I & PR, Cinematography be pleased to state:

a) Whether it is a fact that some cinema theatres and multiplexes have increased the rates of movie tickets recently and if so, the reasons therefor;

b) Whether there are any regulations on the number of shows to be screened in the Multiplexes and I-Max theatres; and

c) If so, the details thereon;

**HON'BLE MINISTER FOR I & PR, CINEMATOGRAPHY**
**(MS.D.K.ARUNA)**

a) Yes Sir. Certain theatre Owners have obtained Court directions permitting enhancement of rates. Similarly, in view of the enhanced maintenance cost etc., based on the representations of managements of certain multilplexe theatres, permission was accorded for enhancement of admission rates.

b & c) Government, in exercise of powers conferred by the A.P.Cinemas (Regulations) Rules, 1970, have permitted certain multilplexe theatres to exhibit (5) shows between 10.00 A.M. to 01.00 A.M. instead of (4) shows.

L.C.Q. No. 5394 (146)

Sri Balasani Laxminarayana,
Sri Chigurupati Vara Prasad,
Sri Patnam Narender Reddy,

WILL THE MINISTER FOR AGRICULTURE BE PLEASED TO STATE

a) Whether it is a fact that the Union Government imposed a cut of 2 lakh Tonnes of Urea and other Fertilizers.

b) The details of proposed supply of fertilizer by the Union Government be placed on the Table of the House;

c) Whether the fertilizers rates are also increased again;

